# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 21 నవంబర్ 2023 | 8 పేజీలు




## ప్రభుత్వం మంచిదైతే.. ప్రజలు బాగుంటారు..

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- ఆలోచించి... పార్టీల చరిత్ర చూసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవారికే ఓటేయండి
- ఆటో రిక్షాలకు ఫిట్‌నెస్ ఫీజును రద్దు చేస్తాము
- మానకొండూరు నియోజకవర్గాన్ని దళిత బంధు ప్రాజెక్ట్‌గా తీసుకుంటాం
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు






2 లో..

## ప్రభుత్వం రాగానే షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తాం

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా



- బీడీ కార్మికులకు ప్రత్యేక ఆసుపత్రి
- ప్రభుత్వం రాగానే అయోధ్య ఉచిత దర్శనం
- వరికి మద్దతు ధర మూడు వేల ఒక వంద
- బిఆర్ఎస్ స్టీరింగ్ ఓవైసి చేతిలో
- మాదిగ వర్గీకరణతోనే వారికి న్యాయం

సూర్య, మెట్ పల్లి



2 లో..

## సింగరేణి సంస్థను కాపాడుకున్న ఘనత సీఎం కెసిఆర్ దే

- తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల బాగస్వామ్యం మరువలేనిది
- అవినీతి గురించి రేవంత్‌రెడ్డి... శ్రీధర్‌బాబులు మాట్లాడటం విడ్డూరమే
- మంథని అభివృద్ధిపై శ్రీధర్‌బాబు బహిరంగ చర్చకు సిద్ధమేనా
- పుట్ట మధు గెలుపుతోనే మంథని రూపురేఖలు మారిపోతయ్
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క

సూర్య సెంటినరీ కాలనీ



## మేమిద్దరం.... మాకు చేరోక ఓటు

– భార్యాభర్తల వినూత్న ప్రచారం

సూర్య, హుజురాబాద్



వారిద్దరూ భార్య భర్తలు..... వారు ఇద్దరూ కూడా హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నారు..... వారి ద్దరికీ ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు..... ఒకరికి ( బరిగే గట్టయ్య యాదవ్) రోడ్డు రోలర్ గుర్తు మరొకరికి( బరిగే మాధవ రాణి )ఎయిర్ కండిషనర్ గుర్తు అయితే విచిత్రంఏమిటంటే తమ ప్రచారం కోసం ఎలాంటి రథాలు, వాహనాలు లేకుండా సాదాసీదాగా ఇద్దరూ కలిసి ఒకే మోటార్ సైకిల్ పై కలిసి తిరుగుతూ తామద్దరికీ చేరోక ఓటు వేయాలని కోరుతున్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను (మిగతా 2లో)

# ప్రభుత్వ మంచిదైతే... ప్రజలు బాగుంటారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ మంచిదైతే... ప్రజలు బాగుంటారని సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. తిమ్మాపూర్ మండలంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసిఆర్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీయే దోఖాబాజీ పార్టీ. మంచిగున్న తెలంగాణను ఊడగొట్టి 58 ఏండ్లు మనల్ని ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాము అని అంటున్నారు ఇందిరమ్మ రాజ్యం ఉన్నపుడే ఆ రోజు ఎన్టీ రామారావు పార్టీ పెట్టి అధికారం చేజిక్కించుకొని రెండు రూపాయలలు కిలో బియ్యం ఇవ్వడంతో ప్రజలు తిండి తినగలిగారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ పాలన, వలసలు ఉన్నాయని అన్నారు .అలాంటి కాంగ్రెస్ కు అధికారమిస్తే మళ్లీ అవస్థలు పడుతామని అన్నారు. ఎన్నికలు వచ్చాయంటే హడావుడి, అభాండాలు, లొల్లులతో గందరగోళం చేస్తారు. గెలవడానికి అనేక దుర్మార్గాలు, నెరవేర్చక ˇపోవడాలన్నీ జరుగుతుంటాయి అని అన్నారు. ఈ ఎన్నికల్లో మానకొండూరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రసమయి బాలకిషన్ నిలబడ్డడు. మిగిలిన పార్టీలు అభ్యర్థులను నిలబెడుతయ్. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల గత చరిత్రను, గతంలో ఆయా పార్టీలు ప్రజలకేం చేసినాయో.. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత బాగా అభివృద్ధి చేసిందో బేరీజు వేయాలి అని అన్నారు. రాష్ట్రం, దేశం యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎంత దుస్థితిలో ఉన్నారో మన కండ్ల ముందే ఉంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన రాకముందు పదేండ్లు కాంగ్రెస్ పాలననే ఉన్నది. కొత్త రాష్ట్రం ఏర్పడ్డప్పుడు తెలంగాణాలో కరెంటు, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. చాలామంది ప్రజలు బతుకపోయేది. రైతుల ఆకలిచావులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు.. అనేక సమస్యలు ఉండేవి. ఆర్థిక మేధావులను పిలిచి, మేధోమథనం చేసి, ఒక పంథాలో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళుతున్నాం అని అన్నారు. ఆటో రిక్షాలకు ఫిట్ నెస్ ఫీజును రద్దు చేస్తామనీ హామీ ఇచ్చారు. మానకొండూరు నియోజక వర్గాన్ని దళిత బంధు ప్రాజెక్ట్‌గా తీసుకుంటాం అని అన్నారు. 'కంటి వెలుగు' అనే ప్రోగ్రాం వస్తుందని ఎవరన్నా చరిత్రలో అనుకున్నరా?.. ఎవరన్నా ఊహించిండ్రా?.. రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత పరీక్షలు చేసి, 80 లక్షల మందికి ఉచితంగా కండ్లద్దాలు పంపిణీ చేసినం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటి తీరువా బకాయిలు పూర్తిగా మాఫీచేసి, రద్దు చేసినం. ఉచితంగా సాగునీటిని అందిస్తున్నాం. 24 గంటల కరెంటును ఉచితంగా రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్నది. దేశంలో మొదటిసారిగా 'రైతు బంధు'ను మనం అందిస్తున్నాం అని అన్నారు. రైతు బీమాను కూడా పెట్టి రైతులు, వారి కుటుంబాలకు భద్రత కల్పించాం. రైతులు పండించిన పంటలను కొంత నష్టం వచ్చినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములకు వాళ్ల బొటనవ్రేలుకే అధికారం ఇచ్చినం. ధరణి ద్వారా రైతు బంధు, రైతు బీమా, పంటల కొనుగోళ్ల డబ్బులను దళారీల ప్రమేయం లేకుండా డైరెక్ట్ గా అకౌంట్లలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వేస్తున్నది అని అన్నారు. ధరణి తీసేస్తాం.. పైరవీ, భూకబ్జాలు పెడుతాం అనే దందాతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ వస్తోంది. రైతాంగం ఆలోచించాలని అన్నారు.

## మేమిద్దరం మాకు చేరోక ఓటు

(మొదటి పేజి తరువాయి)

తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెల్లి, పట్టణాల్లో షాపులకు వెల్లి ఓట్లు వేయాలని కోరుతున్నారు. తమలో ఎవరు గెలిచినా హుజురాబాద్ నియోజకవర్గంను అభివృద్ధి చేస్తామని చెప్తున్నారు. ముఖ్యమంత్రి వద్ద నుండి నిధులు తీసుకొని వచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అంటున్నారు. భార్య భర్తలు చేస్తున్న వినూత్న ప్రచారం చూసి వీరి రూటే సపరేటు అని ప్రజలు అనుకుంటున్నారు.

## మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రషీద్ పాషా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన ఎండి రషీద్ పాషా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. నా ఎన్నికకు సహకరించిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు, మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎలక్షన్లో తమ వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు.

## సింగరేణి సంస్థను కాపాడుకున్న

# ఘనత సీఎం కెసిఆర్ దే

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థను అప్పుల పాలు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కాపాడుకున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆదివారం రాత్రి రామగిరి మండలం సెంటనరీకాలనీ వాణి స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి సింగరేణి సంస్థకు నష్టాలు తీసుకువచ్చింది వాస్తవం కాదా, దీనికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రాణం, నాదంలా సింగరేణి సిరులవేణిలా కాపాడుకుంటున్నామని ఆమె తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో సింగరేణి కార్మికుల బాగస్వామ్యం ఎన్నడూ మర్చిపోలేనిదని, ఆనాడు కార్మికులంతా కదం తొక్కితే ఢిల్లీ పీఠం కదిలి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక ఏండ్లుగాపెండింగ్‌లో ఉన్ని డిపెండెంట్ ఉద్యోగాల సమస్య పరిష్కరించి 19వేల ఉద్యోగాలు కల్పించామని ఆమె గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మితే మోసపోయి గోసపడుతామని, గత ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఐదేండ్లుగా ఏం చేశాడని ఆలోచన చేయాలన్నారు. ఎవరైనా సమస్య చెప్పుకుంటే పైన మా సర్కారు లేదు నాతో పని కాదని చెప్పే వాళ్లకు మళ్లా ఓట్లు వేస్తే అదే మాట చెప్తారని, రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ ప్రభుత్వంలో మనోడు ఉంటేనే మనకు మేలు జరుగుతుందని తెలుసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి నుంచి మొదలు శ్రీధర్‌బాబు వరకు ఎప్పుడూ అవినీతి గురించే మాట్లాడుతున్నారు తప్ప అభివృద్ధి, మంచి గురించి ఆలోచన చేయడంలేదన్నారు. ఇటీవల మంథనికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ మాట్లాడుతున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.80వేల కోట్లు వెచ్చిస్తే లక్ష కోట్ల అవినీతి ఎట్లా జరుగుతుందని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎక్కడ తప్పులు దొరుకుతాయని వెతకడం తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేద్దామనే ఆలోచన లేదని విమర్శించారు. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు, అబివృద్ధి పనులు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపారని ఆమె అన్నారు. ఈనాడు వ్యవసాయాన్ని పండుగలా జరుపుకుం టున్నామని, ఒకప్పుడు కరెంటు, నీటి కష్టాలు ఉండేవని, నాటి పరిస్థితులు ఈనాడు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏనాడైన ఏ రైతుకైనా ఒక్క రూపాయి సాయం చేయాలని ఆలోచన చేసిండ్లా అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటిసారి గెలిపిస్తే వేయి రూపాయల పించన్ పెంచుతానని, రెండోసారి రెండువేలు చెప్పి ఐదేండ్లు ఠంచన్‌గా అందించారని, మూడోసారి కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి మాట నిలబెట్టుకుంటారని, ఈసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడువేల పించన్‌తో పాటు అనేక పథకాలు అమలు చేస్తామన్నారు. అంతేకాకుండా మంథనినియోజకవర్గ అభివృద్ధి సీఎం కేసీఆర్ వేయికోట్లు ప్రకటించారని, పుట్ట మధన్నను గెలిపించుకుంటే వేయి కోట్లతో మంథని రూపురేకలు మారిపోతాయని అన్నారు. మంథని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదర్‌బాబు బహిరంగ చర్చకు సిద్దమేనా అని ఆమె సవాల్ చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంపై ఎక్కడకు రమ్మంటేఅక్కడకు చర్చకు వస్తామని, మేం అన్ని చేశాం కనుకనే ధైర్యంగా చర్చకు వస్తామని చెప్తున్నామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏమీ చేయలేదు కనుకనే శ్రీధర్‌బాబు చర్చకు సిద్దంగా లేడని ఆమె ఎద్దేవా చేశారు. మంచిమనస్సున్న పుట్ట మధన్నను గెలిపించుకోవాలని, ఆయనను గెలిపించుకుంటే పది మందికి మేలు జరుగుతుందని అన్నారు. మొదటిసారి గెలిపించుకుంటే మంథనిని అభివృద్ధి చేశాడని, అనేక సేవలు అందించారని, రెండోసారి ఓడగొట్టినా మీ మధ్యలో ఉన్నాడని అన్నారు. గెలిచినా ఓడినా ప్రజల మధ్యలో ఉండేవాడే నాయకుడని, అలాంటి నాయకుడే పుట్ట మధూకర్ అని కొనియాడారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను మంథనిలో పుట్ట మధన్నను ఆశీర్వదించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రాగానే షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తాం

**సూర్య, మెట్ పల్లి**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో మూత పడ్డ మూడు షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో బీజేపీ జరిపిన సకల జనుల విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అమిత్ షా ప్రసంగం ప్రారంభం చేస్తూ తాను మీతో తెలుగులో మాట్లాడలేక పోతున్నాందుకు తనను క్షమించుమని కోరారు. హిందువులు అందరు మూడు దీపావళి లు జరుపుకోనున్నారు. వాటిలో రాష్ట్ర ప్రజలు ఈ మధ్యనే ఒక దీపావళి జరుపుకున్నారు. వచ్చే నెల మూడవ తేదీన తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తో రెండవ దీపావళి జరుపుకోనున్నాం. అలాగే మూడవ దీపావళి జనవరి 22న ప్రధాని నరేంద్ర అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట చేయడం తో మరో దీపావళి జరుపుకోనున్నాం. ఇక తెలంగాణ ప్రజలు ఇక్కడ తెలంగాణ లో బీజేపీ సర్కార్ ను ఏర్పాటు చేస్తే ఫ్రీగా అయోధ్య రాముని దర్శనం చేసుకోవచ్చు. కోరుట్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ గురించి మాట్లాడుతూ తాను పసుపు బోర్డ్ కోసం కేంద్రం లోని అందరితో గొడవలు పెట్టుకున్నాడు. దింతో స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇక్కడికి వచ్చి పసుపు బోర్డ్ ప్రకటించారు. ఇప్పుడు పసుపు బోర్డ్ తో పాటు నిజామాబాద్ లో రెండు వందల కోట్లతో మందుల కోసం పసుపు ప్రయోగ శాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్టంలో లక్షల మంది బీడీ కార్మికులు ఉండగా కేవలం ఒక్క నిజామాబాద్ పరిధిలో మూడు లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు. వారి కోసం నిజామాబాద్ లో ఐదు వందల పడకల పెద్ద ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. కెసిఆర్ అధికారం లోకి రాగానే దళితున్ని ముఖ్యమంత్రి ని చేస్తాను అని మోసం చేశాడు. వర్గీకరణ తోనే మాదిగలకు న్యాయం జరుగుతుంది. అలాగే కెసిఆర్ ఇప్పుడు కొడుకును ముఖ్యమంత్రి ని చేద్దామని అనుకుంటున్నాడు. కానీ బీజేపీ మాత్రం బిసిని ముఖ్యమంత్రిని చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ కారు స్టిరింగ్ కెసిఆర్ చేతిలో లేదు. అలాగే వారి కొడుకు కేటీఆర్, కూతురు కవిత చేతిలో లేదు ఆ స్టిరింగ్ ఓవైసి చేతిలో ఉన్నది. ఒక్క మిషన్ కాకతీయ లో నె కెసిఆర్ వెల కోట్లు దోచర్. ఇంకా మిషన్ భగీరథ, అవుటర్ రింగ్ రోడ్డు, మియాపూర్ భూములు, కాళేశ్వరం, గ్రానైట్స్ లలో అవినీతికి పాల్పడ్డార్. బీజేపీ ప్రభుత్వం రాగానే వారు జైలుకు వెళ్తారు. రైతులకు వరికి మద్దత్తు ధర రూ 3100 ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది అన్నారు. బీజేపీ ఎం చెప్తుందో అదే చేస్తుంది. కోరుట్ల బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను మీరు ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపిస్తే బీజేపీ అతన్ని ఇంకా పెద్దవానిగా చేస్తుంది అని అన్నారు.



## గల్ఫ్ కుటుంబాల సంక్షేమానికి కేంద్రం ప్రత్యేక కృషి

**-కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్**

తెలంగాణ రాష్ట్రంలో గల్ఫ్ కుటుంబాల సంక్షేమానికి కేంద్రం ప్రత్యేక కృషి చేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్టంలో ఉన్న గల్ఫ్ కుటుంబాలు, గల్ఫ్ కార్మికుల సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకుపోవడం తో వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. అలాగే రైతుల అభివృద్ధి కోసం కేంద్రం పసుపు బోర్డ్ ప్రకటించినదని, అలాగే మూత పడ్డ చెరుకు ఫ్యాక్టరీలను కూడా తెరిపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు జగిత్యాల బోగా శ్రావణి, ఆర్మూర్ రాకేష్ రెడ్డి, ధర్మపురి కుమార్, బాల్కొండ అన్నపూర్ణ, బీజేపీ నాయకులు సురభి నవీన్, ఏలేటి నరేందర్ రెడ్డి, ఆకుల లింగారెడ్డి, జె యన్ వెంకట్ -సునీత, డా. రఘు, సుకెందర్, బొడ్ల రమేష్, ధోనికేనా నవీన్, బద్దం గంగధర్, రుద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ దేవుడు అన్నప్పుడు దండం పెడితే తప్పేంటి

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, జమ్మికుంట రూరల్**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ అభివృద్ధి మంత్రంతో బిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళుతుందని, ఓటర్ దేవుడు అన్నప్పుడు దండం పెడితే తప్పేంటి అని హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి, తనుగుల, విలాసాగర్, గంగ్రపల్లి గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలు పరిచిన సంక్షేమ పథకాలతో ఎన్నో పేద కుటుంబాల జీవితాల్లో వెలుగు నిండిందన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో పాటు, 19వేల కోట్లతో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఇప్పుడు కూడా పేదోళ్ల కు ఏ బాధ ఉండకూడదని కొత్త మేనిఫెస్టోని తయారు చేశారని అన్నారు. మొన్న జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ హుజురాబాద్ అభివృద్ధి నా బాధ్యత అని అన్న మాట గుర్తు చేశారు. గత రెండేళ్లుగా జమ్మికుంట లోని ప్రతి వార్డును అభివృద్ధి చేసుకుందామని, హుజురాబాద్ లో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి 1000 కోట్లు తీసుకువచ్చి హుజురాబాద్ సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకె రాజకీయంలోకి వచ్చానని, నాతో పాటు నా కుటుంబ సభ్యులంతా ప్రజాసేవకే అంకితం అన్నారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం ఏం చేస్తాడో చెప్పడం మరిచి నా కుటుంబం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నేను నా కుటుంబం ప్రజల కోసం ప్రజా సేవ కోసమే ఉంటామన్నారు. ఈసారి హుజురాబాద్ నియోజకవర్గం పై గులాబీ జెండా ఎగరడం తథ్యమన్నారు. నియోజకవర్గ ప్రజలంతా అభివృద్ధి కాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని నిర్ణయిం చుకున్నారని అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో మిగిలిపోయిన, రోడ్లు కాలువలు, కుల సంఘాల భవనాలతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. దీంతో పాటు గృహలక్ష్మి, బిసి లోన్లకు దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ ఎన్నికల అనంతరం ప్రతి ఒక్కరికి దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలతో పాటు బీసీ లోన్ చెక్కులు కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జమ్మికుంట మున్సిపల్ చైర్ పర్సన్ తక్కల్లపల్లి రాజేశ్వర రావు, పింగిలి రమేష్, దేశిని కోటి, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**మా కష్టాన్ని కూడా గుర్తించండి...**

**ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని రెడ్డి...**

గత 15 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజాసేవ చేసుకుంటున్నామని ఒకసారి మా కష్టాన్ని కూడా గుర్తించాలని, దండం పెట్టి, కొంగు పట్టి అర్థిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వాలంటూ హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మొదలు ఇప్పటి వరకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన గొప్ప ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మని అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ అయినప్పుడు ఇక్కడ వేరే వారిని ఎన్నుకుంటే అభివృద్ధి జరగదని, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గెలిచిన తర్వాత నీకు ఇచ్చిన హామీలతో పాటు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులన్నీ చేపించే బాధ్యత తీసుకుంటానన్నారు.

# యువతను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**- మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - బిఆర్ఎస్, బిజెపి దొందు దొందే - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**

నోటిఫికేషన్ల రద్దుతో టిఆర్ఎస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యువతను ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా వీణవంక మండలం మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూరు, ఎలబాక, గంగారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ రెండు దొందు దొందే అని, కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం రాష్ట్రమంతా ఉచితంగా రూపకల్పన చేపట్టినట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తు బిల్లు ఉచితమని తెలిపారు. ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని తెలిపారు. రైతులకు రైతు భరోసా కింద 15,000 వేల రూపాయలు సంవత్సరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నదని తెలిపారు. రైతు కూలీలకు కూడా 12 వేల రూపాయలు సంవత్సరంకి ఇవ్వబోతున్నట్లు తెలిపారు. కౌలు రైతులకు కూడా 15,000 రూపాయలు, ఎకరాకి వరి పంటకు 500 రూపాయలు బోనస్ గా, యువతకి యువ వికాసం పేరిట ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని, చేయూత కింద నెలవారి పెన్షన్ గా 4000 వేలు, పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ భీమా కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో యువతకు మొండి చేయి చూపిందని, నోటిఫికేషన్ వేస్తూ రద్దు చేస్తుంది తప్ప వాటిని నిర్వహించడం లేదని గ్రామాల్లో ఉంటున్న యువత అప్పులు చేసి మరి కోచింగ్ సెంటర్లకు వెళితే నోటిఫికేషన్ రద్దుతో ఉద్యోగాలు లేక కూలీలుగా మారుతున్నారని, కొందరు మద్యంకు బానిసై కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని వాఖ్యనించారు. ప్రభుత్వం చేసిన తప్పిదానికి యువకులతో పాటు తల్లిదండ్రులు మోసపోయారని, ఈ ప్రభుత్వానికి ఎన్నికల్లో చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హామీ ఇస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేసి తీరుతామని, ఒక్కసారి ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని మీ బిడ్డలా పాలన చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లవేన సదయ్య, ఎల్లవేళ రమేష్, ఈదునూరి అనిల్, గొడుగు మల్లేష్, పెద్ది సంపత్ రెడ్డి, గడ్డం కుమార్, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన గెల్లు శ్రీనివాస్

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన రావుల రాజయ్య కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



15 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రతినిధి వొడ్నాల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా గంగుల కమలాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని , ఇంటి ఇంటికి మార్కండేయ నగర్ ,ప్రగతి నగర్, రాంనగర్ , శివనగర్ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించాడం జరిగింది.కరీంనగర్ అభివృద్ధి జరగాలంటే కార్ గుర్తు పై మీ అమల్యమైన ఓట్లు వేయాలని ,స్వచ్ఛందంగా గడప గడపకు వెళ్లి కేసిఆర్ సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15 డివిజన్ BRS పార్టీ యువజన విభాగం ప్రతినిధి వొడ్నాల రాజు ,బాకారపు ప్రశాంత్ , తోడేంగ హరీష్ , ఇప్పనపల్లి శ్రావణ్ ,దానబోయిన రాము, ఇటిక్యాల రాజేందర్ ,సిరాజ్ ఖాన్ , ఇప్పనపల్లి సురేష్ ,శివాజీ , కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ఎస్సీ నియోజకవర్గమైనా మానకొండూరు లోని దళితులందరికీ దళిత బంద్ పథకాన్ని అందించనున్నట్లు చేసిన ప్రకటనకు హర్షిస్తూ కేసీఆర్ కి పాలాభిషేకం చేసినట్లు తెలియజేసారు. అనంతరం మానకొండూరు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘం నాయకులు నాయకులు వంతాడుపుల సంపత్,ఎలుక అనితఆంజనేయులు, కోయడ మురళి, పారునంది జలపతి,మాతంగి లక్ష్మణ్,వడ్లూరి శంకర్,కిన్నెర అంజి,సముద్రాల మల్లేష్,కొమ్ము సంపత్,దప్పు తిరుపతి, ఎనగందుల కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

**- జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారి సూచన మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలో బాలల హక్కల రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు.ఇట్టి సందర్భంగా క్రిస్టియన్ కాలనీ లో గల బాలసదానంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పాల్గొని ముఖ్యమైన బాలల హక్కులు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు గురించి అవగాహన కల్పించారు.బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత అని అన్నారు.పిల్లలు అందరు అన్ని హక్కులను వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదుగాలని అన్నారు. ఏదైనా ఆపద ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ ను సంప్రదించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, బాలసదానం సూపరింటెండెంట్ సంతోషి, బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో రాణించిన వాణీనికేతన్ విద్యార్థులు

**సూర్య.ఇల్లంతకుంట**



ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్స్ 2023లో వాణీనికేతన్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీలలో కటా ఈవెంట్ లో వరుణ్ రాజ్ రజతపతకాన్ని, గణేష్ కాంస్య పతాకాన్ని సాధించారు. కెట్ ఈవెంట్ లో కౌషిక్ కుమార్ కాంస్య పతాకాన్ని అందుకున్నాడు. పాఠశాల ఆవరణలో సోమవారం ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు అభినందన సమావేశం జరిగింది. కార్యక్రంలో కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసింది

## - రవిశంకర్ లోకల్: - మేడిపల్లి సత్యం నాన్ లోకల్: - నాగి శేఖర్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో సోమవారం రోజు బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ముందు నాగి శేఖర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాగి శేఖర్ మాట్లాడుతు నేను గత ఇరవై రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ లో పని చేశాను అని అన్నారు. అనేక విధాలుగా భాధ్యతలు నిర్వహించాను చొప్పదండి నియోజక వర్గం ఏర్పడ్డప్పటి నుండి ఇప్పటి వరకు కనీసం ఒక్కసారి కూడా మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు అని చెప్పారు. ఇది దుర్మార్గం అని అన్నారు. మేడిపల్లి సత్యం రాజకీయ వ్యభిచారి



అని అన్నారు. సత్యం లోకల్ కాదు అని అన్నారు అతనిది నాన్ లోకల్ అని చెప్పారు.సు%శీ%కే రవిశంకర్ లోకల్ అని చెప్పారు. రవిశంకర్ ది బూరుగుపల్లి స్వత గ్రామం ఇక్కడే ఉంటాడు అని అన్నారు. కాని సత్యం నీ అడ్రస్ ఎక్కడ నీ ఊరు ఎక్కడ నీ ఇల్లు ఎక్కడ ఉందో చెప్పు అని అడిగారు. నియోజక వర్గం లో దాదాపు గా యాభై వేల పైచిలుకు గా మాదిగ ఓట్లు ఉన్నాయి అని గుర్తు చేశారు. ఒక్క మాదిగ ఓటు కూడా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయోద్దు అని పిలుపు ఇచ్చారు. రవిశంకర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారు. అని చెప్పారు. ఈ కార్యక్రమం లో కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగారావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, వైస్ ఎంపిపీ పర్లపల్లి ప్రసాద్, మండల పార్టీ అద్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ పార్టీ అద్యక్షులు కొత్తూరి స్వామి, నరసింహ రెడ్డి,పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎఫ్.ఆర్.ఎస్. హాజరులో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

**సూర్య, రాయికల్**



ఎఫ్.ఆర్.ఎస్. హాజరులో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డికి ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ ఎఫ్.ఆర్.ఎస లో రిజిష్టర్ కాబడిన విద్యార్థుల హాజరు కొన్ని సందర్భాల్లో కొందరివి రావడం లేదని, హాజరు సక్సేస్ ఫుల్ వచ్చిన వారందరివి రిపోర్ట్స్ చూపించడం లేదని,అటెండెన్స్ తీసుకోవడానికి చాలా సమయము పడుతుందని ఆయన అన్నారు.గ్రూఫ్ అటెండెన్స్ లో సరిగా స్కానింగ్ కావడంలేద నీ,అయిన వారందరి అటెండెన్స్ రావడంలేదని,ఆఫ్ లైన్ లో తీసుకున్న అటెండెన్స్ ఆన్ లైన్ అప్డేషన్ సరిగా కావడంలేదని,కొన్ని సందర్భాల్లో నెట్వర్క్ సమస్యలుంటున్నాయని మా సంఘ దృష్టి కి వచ్చినదని ఆయన అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ లో ఈ సాంకేతిక సమస్యలతో పాటు,ఇంకేమైనా సాంకేతిక టెక్నికల్ ప్రాబ్లమ్స్ వుంటె పరిష్కరించాలని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి ని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు 1927 జగిత్యాల జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కల్వకుంట్ల దీప్తి

**సూర్య,కోరుట్ల టౌన్**



పట్టణంలోని 1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుకై ఆయన సతీమణి దీప్తి రావు ఇంటింటికి ప్రచారం సోమవారం నిర్వహిం చారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఆమెతో కౌన్సిలర్ సంఘ మాలతి లింగం, కోఆప్షన్ సభ్యులు అన్వర్,మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్ప ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ..

## రాష్ట్రస్థాయి పథకాలు సాధించిన కోరుట్ల యువకులు

**సూర్య -కోరుట్ల**



రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో కోరుట్లకు చెందిన యువకులు ఎనిమిది పథకాలను సాధించినట్లు కోరుట్ల వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం ఏ బారి తెలిపారు. సోమవారం హైదరాబాదులో జరిగిన ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ద్వారా నిర్వహించబడిన రాష్ట్రస్థాయి పోటీలలో కోరుట్ల కు చెందిన ఎం ఏ అది 105 కేటగిరి ఫుడ్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ లో ,బెంజ్ ఫ్రేమ్లో, బంగారు పథకాలు సాధించాడు.అలాగే ఠాగూర్ పృథ్వీ రాజ్ సింగ్ 75 కేజీ బెంజ్ ఫ్రేమ్లో వెండి పథకం బెంజ్ ఫ్రేమ్లో ఫ్రాగ్మన్ శీర్షిక గెలిచాడు.మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన గౌరు సాయి చైతన్య 75 కేజీలు కూల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, డేట్ లిఫ్ట్ లో బంగారు పతకాలు సాధించారు.120 కేజీ కేటగిరీలో కూల్ క్లాసిక్ డెడ్, లిఫ్టో బంగారు పథకాలు సాధించారు .వీరి విజయం పట్ల తల్లిదండ్రులు, స్నేహితులు, పట్టణ ప్రజలు వీరిని అభినందించారు.

## మంత్రి కొప్పుల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ లీడర్లు

**సూర్య వెల్గటూర్**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వలసలు కొనసాగు తున్నాయి. తాజాగా వెల్గటూర్ ఉమ్మడి మండలాల బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు, ఎనగందుల తిరుపతితో 20 మంది కార్యకర్తలు. అలాగే ధర్మపురి మండల ఓబిసి మండల అధ్యక్షుడు కోడిగంటి కిరణ్ లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో సోమవారం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మంత్రి కొప్పుల గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## సంజయ్ కి పెద్దాపుర్ గ్రామ ప్రజల ఘన స్వాగతం



**- మల్లన్న, ప్రజలు ఆశీర్వదించాలి**

**సూర్య, మెట్ పల్లి టౌన్**

మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ కి గ్రామ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. మొదట గ్రామ ప్రారంభంలో గలా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి గ్రామ మధ్యలో ఉన్న పెద్దాపూర్ మల్లన్న గుడి వద్దకు వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ పెద్దాపురం మల్లన్న, గ్రామ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. మా నాన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నియోజ కవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, నేను మీ బిడ్డను మీకు సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించాలని ప్రజలను కోరారు, రాబోయే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గన్నీ మరింతాగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ చేయుత

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం శివాజీ నగర్ లోని అమ్మ నాన్న లేని నిరుపేద కుటుంబానికి చెందిన జుంజురి సంధ్యకు ఈనెల 25న వివాహం కలదు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాయికల్ లయన్స్ క్లబ్ సభ్యులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డీసీ మ్యాకల రమేష్ మాట్లాడుతూ ఇలాంటి అమ్మానాన్న లేని నిరుపేదలకు రాయికల్ లయన్స్ క్లబ్ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. సంవత్సరము క్రితం వీరి అమ్మ జుంజూరి సుజాత మరణించారని వార్త తెలుసుకున్న వెంటనే రాయికల్ లయన్స్ క్లబ్ తరుపున బాడీ ఫ్రీజర్, పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మోసారాపు శ్రీకాంత్,కోశాధికారి గంట్యాల ప్రవీణ్, లయన్స్ సభ్యులు సామల్ల గోపాల్,ఎలిగేటి అనిల్, ఉషకిరణ్, అంజిరెడ్డి, బోలసాని ఆంజనేయులు,ఎద్దండి దివాకర్,వాసం ప్రసాద్, కడకుంట్ల నరేష్ తమ వంతు ఆర్థిక చేయూతను అందజేశారు.

## పేదల బతుకులను బజారు పాలు చేసింది కాంగ్రెస్సే

**- మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య వెల్గటూర్.(ధర్మపురి)**



పేదల బతుకులను కాంగ్రెస్ పార్టీ బజారు పాలు చేసిందని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని గోవిందుపల్లి,గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలను ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆ గ్రామనికి చెందిన మంత్రి ఈశ్వర్ అభిమాని దాసర్ల కాంతయ్య మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ఎన్నికల ప్రచార ఖర్చు కోసం రూ. 10 వేల రూపాయలు అందించారు.అనంతరం కమలాపూర్ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ కు ఓటేస్తే ఉన్న పథకాలను అటక ఎక్కిస్తారు తప్ప కొత్తగా ఏమి చేసేది ఉండదన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ పార్టీని.. రానున్న ఎన్నికల్లో మరో సారి గెలిపించాలని కోరారు. కమలాపూర్ గ్రామంలో పలువురు యువకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**సూర్య ఇబ్రహీంపట్నం**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి సోదరి సమత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని అభివృద్ధి పనులు చేస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలం లోని డబ్బా గ్రామంలో గత రెండు రోజుల క్రితం పొట్టి మహేష్ ఇంటిలో అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశంతో ఆ ఇంటిని సందర్శించిన డబ్బా గ్రామ ఎంపీటీసీ శ్రీమతి దేశెట్టి శాంతి జీవన్ , స్థానిక బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని సందర్శించి జరిగిన విషయం అడగగా సార్టు సర్క్యూట్తో జరిగినట్టు వెల్లడించారు . స్థానికులు చుట్టుపక్కల వారు అగ్నిమాపక సిబ్బందికి తెలియపరచడంతో సమయానికి వచ్చి మంటలు ఆర్పి వేయడం జరిగిందని దానివల్ల కొంత ఆస్తి నష్టం జరిగిన ప్రాణ నష్టం జరగలేదని బాధితులు ఎంపీటీసీ శాంతకు వివరించారు. ఇట్టి విషయాన్ని శాంత విని బాధిత కుటుంబానికి మనోధైర్యం చెప్పి తక్షణ సాయం కింద 2000 రూపాయలు నగదు పొట్టి మహేష్ భార్య అంజలికి వెంటనే అందించారు. వారిది పేద కుటుంబం కావడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయించి , మహేష్ తల్లిదండ్రుల్లో ఒకరికి పింఛన్ కూడా మంజూరు చేయించుటకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో డబ్బా గ్రామ ఎంపిటిసి దేశిట్టి శాంతి జీవన్ దంపతులు , నాయకులు గోపి రమేష్ ,కోటి శ్రీనివాస్ , ఎడ్ల రఘు , జరుపుల సలాం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వారు ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశం

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- ఇంటి నుంచి నిర్వహించే పోలింగ్ ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఓటు గోప్యత పాటించి ఇంటి వద్ద నుంచి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇంటి నుంచి నిర్వహించే పోలింగ్ ప్రక్రియపై సంభందిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారి కోసం ఎన్నికల బృందాలు ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటు హక్కు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు, తెలియ జేయాలని, వారి ఏజెంట్ లు సైతం బృందాలతో ఇంటి వద్దకు వెళ్ళవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకున్న సమయంలో ఓటర్ కు గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఎవరి ఒత్తిడికి గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్.మధు మోహన్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైనది ఓటుహక్కే

**సూర్యమంథని**



ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైనది ఓటు హక్కు అని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, మంథని రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ హనుమా నాయక్ లు పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, పాలనాధికారి ముజిమ్మిల్లా ఖాన్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ లు, అన్ని విభాగాల అధికారులు కలసి ఓటర్ అవగాహన కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ ఓటు హక్కుకు గల ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్, మంథని తాసిల్దార్ రాజయ్య, మీడియా సెల్ నోడల్ అధికారి తూము రవీందర్, నాయబ్ తాసిల్దార్ గిరిప్రసాద్, మంథని ఎంపీడీవో రమేష్, మంథని ఎస్సైలు కిరణ్ కుమార్, రాణి వర్మ, సంక్షేమ శాఖ సూపర్డెంట్ కొట్టే రాజయ్య, రెవెన్యూ అధికారులు రాజిరెడ్డి, త్రివేణి, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సంక్షేమ శాఖ సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది, బూతు లెవెల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ మద్యం దుకాణాలపై ప్రత్యేక నజర్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి ఎక్సైజ్ శాఖ నిత్యం తనిఖీలు చేపడుతుంది. సోమవారం పెద్దపెల్లి పట్టణంలోని వివిధ మద్యం దుకాణాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మద్య దుకాణం పనివేళలు తప్పకుండా పాటించాలని సమయం దాటిన తర్వాత మద్యం అమ్మ రాదని హెచ్చరించారు. మద్యానికి సంబంధించిన రికార్డులు తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. తనిఖీలలో భాగంగా పట్టణంలోని చంద్ర వైన్స్ లో రికార్డులు సరిగా లేకపోవడంతో కేసు నమోదు చేసి 15వేల రూపాయలు జరిమానా విధించారు. ఖిల వనపర్తికి చెందిన కుమారస్వామి అక్రమంగా మద్యం రవాణా చేస్తుండగా పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మద్యం అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## బాలికల జూనియర్ కళాశాల సందర్శన

**సూర్య మంథని**



మంథని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారిని కల్పన సో వ ు ఎా ం ం సందర్శించారు. విద్యార్థుల హాజరు నమోదు, సిలబస్, ఇతర అంశాలపై చర్చించి, రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులు అందరూ కళాశాలకు హాజరు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. కళాశాల కు హాజరు కాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సలీమ్, అధ్యాపకులు విద్యాధికారినిని శాలువతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సూర్య మంథని**



మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్. పరిశయ్య అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ విద్యార్థులు నిత్యజీవితంలో పుస్తక పఠనం అనేది ఒక అలవాటుగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డాక్టర్ భరత్, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ కృష్ణ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అధ్యాపకులు సతీష్, అమర్నాథ్, ముకుందము, మానస, రజిత గ్రంథాలయ ఆఫీసు సిబ్బంది, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నేత బిఆర్ఎస్ లో చేరికా

**సూర్య మెట్ పల్లి టౌన్**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజెపికి సీనియర్ నేత సాంబారి ప్రభాకర్ సోమవారము మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వారి అనుచరులు కూడా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాంబారి ప్రభాకర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలకు ఆకర్షితునై, ప్రజలకు చేస్తున్న సేవలను మెచ్చి పార్టీలో చేరినట్లు ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## జాతర పోస్టర్ ఆవిష్కరణ



**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవునిపల్లి గ్రామం లోని లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవ కార్యక్రమ పోస్టర్ ను సోమవారం పంచాయతీ పాలకవర్గం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న కళ్యాణం,2 న రథోత్సవం(జాతర) జరుగనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావి శెట్టి కిషన్ ,ఎంపిటిసి పందిళ్ల లక్ష్మణ్, అర్చకులు శ్రీకాంతాచార్యులు పాల్గొన్నారు...

## బిఅర్ఎస్ లోకి పలు కుల సంఘాల చేరిక





**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఆరో వార్డుకు చెందినా టిడిపి సీనియర్ నాయకుడు కంబ నాగరాజు మరియు అంబేద్కర్ కాలనీకి చెందిన పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ముత్యంపేట చెందిన గంగాపుత్ర, కుమ్మరి మరియు పెరక సంఘాలకు చెందిన పలువురు సంఘ సభ్యులు మరియు గోధూరు గ్రామనికి చెందిన అంబేద్కర్ యువజన సంఘసభ్యులు బిఆర్ఎస్ అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అందరికీ పార్టీ కండువాలు వేసి, అందరిని పార్టీలోకి హృదయపూర్వక స్వాగతం పలికి వారికి అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు. కోరుట్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్గం గంగాధర్,రవిరాజా, శేఖర్, ఒజ్జేల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**సూర్య మంథని రూరల్**



మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు భిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి భీఆర్ ఎస్ పార్టీలో కి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ మాటలు వట్టుకొని మార్మానం పోతే

**-50 ఏళ్లు ఏం చేయలేదు, పేదసాదలను పట్టించుకోలేదు... -కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే కటిక చీకటే కాదు బతుకులు బుగ్గిపాలు.**

**-రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**
మందిమాటలు వట్టుకొని మార్మానం పోతే.. మళ్లచ్చే వరకు ఇల్లుకాలిపోయినట్లుంటది కాంగ్రెసోళ్ళ మాటలు నమ్మితే అనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం పాలకుర్తి మండలం కొత్తపల్లి, రామరావుపల్లి గ్రామాల్లో ప్రజా అంకిత ఆశీర్వాద యాత్ర లో భాగంగా జరిగిన కార్యక్రమంలో చందర్ పాల్గొని మాట్లాడారు. మాట్లాడుడు మస్త్ మాట్లాడుతరు, 50 ఏళ్లు ఉన్న నాడు ఏం చేయలేదు.. పేదసాదలను పట్టించుకోలేదు ఇప్పుడు వచ్చి ఏమో చేస్తామని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని అన్నారు. మంచీ చెడు మీరు ఆలోచన చేయాలి, తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టింది ఎవరు? తెలంగాణ సాధించునోడు ఎవడు? ప్రతి ఇంట్ల మంచినీళ్లు తెచ్చినోడు ఎవడు? 24గంటల కరెంటు తెచ్చినోడు ఎవడు? ఇవన్నీ అయ్యాక మేం వస్తామని బయలుదేరారు కాంగ్రెసోళ్లు అని అన్నారు. కాంగ్రెస్ కు నమ్మి ఓటేస్తే కటిక చీకటే... కాంగ్రెస్ నమ్మితే మన బతుకులు బుగ్గిపాలు... 55 ఏళ్లు కాంగ్రెస్ అధికారం ఇస్తే మన జీవితాలను రోడ్డుపై పడేసీ మనకు కష్టాలు మిగిల్చిన రోజులను గుర్తు చేసుకోవాలని అన్నారు. మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అని, ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించడంతోపాటు కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని చందర్ కోరారు. రామగుండం నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండేందుకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, హైదరాబాదు లాంటి కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందే వైద్య సేవలు ఇక్కడ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆడబిడ్డలంతా ఆరోగ్యంగా ఉండేలా 6నెలల కొకసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ మెడికల్ కళాశాలలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారని, తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ ఎ ే ం ని ె ఎ. స్ో ట





ముఖ్యమంత్రి కేసీఆర్ ర గా పో ం ది చా ర ని అన్నారు. రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేసిఆర్ రూ.5 లక్షల బీమా, తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంపు, సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు, అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15 లక్షలకు పెంపు కొత్త ప్రభుత్వంలో జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ సమాజం బీఆర్ఎస్ పార్టీకి
అండగా నిలిచి నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించుకోవాలని చందర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కౌశిక హరి లత, సర్పంచ్ లు మల్లెత్తుల శ్రీనివాస్, శేర్ల లక్ష్మిపతి, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, ఎంపీటీసీ సభ్యులు సంతపురి ప్రియంకా, గోపు అయిలయ్య యాదవ్, మండలాధ్యాక్షులు ఇంజపురి నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లం రాజయ్య, చింతకింది సత్యనారాయణ, కొప్పు రాజేషం, మధన్ మోహన్ రావు, తోట నారాయణ, శ్రీకాంత్, గాజుల ప్రసాద్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డిసెంబర్ 3న ఎస్సారార్ కళాశాలలో కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చోప్పదండి నియోజక వర్గాల అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు సిద్దం చేసిన ఎస్సారార్ కళాశాలలో పకడ్బంది ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్ సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ, పిజీ కళాశాలలో డిసెంబర్ 3న నిర్వహించనున్న అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్, సాధారణ పరిశీలకులు డాః సి.ఆర్. ప్రసన్న లు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో కౌంటింగ్ కేంద్రం కొరకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన పరిశీలకులు సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు కౌ%శీ%టింగ్ కేంద్రంలోనికి ప్రవేశించడానికి ప్రతి నియోజక వర్గం వారిగా వేరు వేరు ప్రవేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌ%శీ%టింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బంది అందరికి ఫొటో గుర్తింపు కార్డులు ఉండేలా చూడాలని సూచించారు. కౌ%శీ%టింగ్ పూర్తిచేసుకున్న ఈవియంలను కళాశాలలో ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూంకు తరలించి క్రమసంఖ్య ప్రకారం నిలువ చేసేలా చూడాలని తెలిపారు. కళాశాలలో టాయిలెట్, మంచినీరు వంటి కనీస మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలని, విద్యుత్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాలలో నియోజక వర్గం వారిగా చేపట్టిన ఏర్పాట్లను గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలకులకు మ్యాప్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి, చోప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, కే. మహేశ్వర్, కళాశాల ప్రిన్సిపల్, రామకృష్ణ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది

**- కాంగ్రెస్ గూండాల నుండి రక్షణ కల్పించాలి**

**- చొప్పదండి ఏంఎల్ఏ సుంకే రవిశంకర్**

**సూర్య బోయినపల్లి**



నాకు ప్రాణహాని ఉంది...కాంగ్రెస్ గూండాల నుండి రక్షణ కల్పించాలను చొప్పదండి ఏంఎల్ఏ సుంకే ర వి శ ం క ర్ పేర్కొన్నారు. బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవిశంకర్ మాట్లాడుతూ పోలీసుల తీరు చాలా బాధాకరం..నాకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వీడియోలు తీస్తున్నారనీ అన్నారు.నాపై హత్యాయత్నానికి ప్రయత్నంచడం నియోజకవర్గం లో ఇది రెండో సారి అని అన్నారు. నీలోజిపల్లి గ్రామంలో నాపై దాడికి ప్రయత్నిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాపాడారని అన్నారు.ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది?అని ప్రశ్నించారుప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ అన్నారు.బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్ ను కూడా నిన్న రాత్రి కాంగ్రెస్ నాయకులు వెంటాడారనీ.. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారనీ అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక దాడులకు దిగుతున్నారనీ పేర్కొన్నారు.ప్రశాంతంగా ఉన్న చొప్పదండిని గుండాల చేతుల్లోకి తీసుకెళ్తున్నారు.తనకు భద్రత కల్పించాలని నా పై దాడికి పాల్పడిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, నాయకులు ఆరెపల్లి రాజు, ఈడుగు స్వామి ,గుంటి శంకర్, పిట్టల రమేష్, జంపుక ఆనంద్ ,నల్లగొండ అనిల్ కుమార్ ,ఎడపల్లి బాబులు ఉన్నారు.

## కౌశిక్ రెడ్డి గెలుపుకై వీధుల్లో విస్తృత ప్రచారం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం 16వ వార్డులో టిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మామిండ్ల వాడ లోని గ్యాస్ గోదాం ఏరియాలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను 16 వార్డు కౌన్సిలర్ మారేపల్లి సుశీల కార్యకర్తలతో కలిసి ప్రచార%శీ% నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ సైతం పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అభివృద్ధి కోసం పాడి కౌశిక్ రెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, పిల్లి సమ్మయ్య, సత్యనారాయణ రెడ్డి, శంకర్, ఉస్మాన్, నవ్య, అఖిల, విజయ, ప్రసాద్, టిప్పు, శారదా తదితరులు పాల్గొన్నారు.

ం సిర్సపల్లిలో.....

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న అనేక కార్యక్రమాలను వారికి వివరించారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసిఆర్ ను చేసి తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకోవాలని, దానికి ప్రజలు సహకరించాలని కొండల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. రామారావు, ఉప సర్పంచ్ వెంకట్రావు, వార్డ్ మెంబర్ మురళి, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, లింగారెడ్డి, రాఘవరావు, రిసోర్స్ పర్సన్ బిక్షపతి, నగనూరి సంపత్, గండు సాయి, గొల్ల చిరంజీవి, కొమురయ్య, కార్తీక్ రావు, శ్రీనివాస్, పలువురు గ్రామ శాఖ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రషీద్ పాషా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన ఎండి రషీద్ పాషా మైనార్టీ సెల్అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. నా ఎన్నికకు సహకరించిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు, మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎలక్షన్లో తమ వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు.

## బి ఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం..

**సూర్య ఇల్లందకుంట::**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు హుజరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటి ఇంటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై కరపత్రం ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట సొసైటీ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి బిఆర్ఎస్ నాయకులు కనుమల గణపతి దంసాని కుమార్ పోడేటి రామస్వామి రామ్ స్వరణ్ రెడ్డి రావుల ఎల్లయ్య పోడేటి వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహిళల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టోను రూపొందించిన ముఖ్యమంత్రి కేసీఆర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీరేణుక మాత మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పెరుమడ్ల మానస, ప్రధాన కార్యదర్శి కొత్తూరి కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలు బొమ్మ పద్మ, సహాయ కార్యదర్శి కాసారపు రాధిక, సభ్యులు పెరుమడ్ల సుజాత, పెరుమడ్ల అనిత, పెరుమడ్ల లత తోపాటు వంద మంది సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో రాష్ట్ర మంత్రి కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్ కార్యాలయంలో కలిసి మద్దతు ప్రకటిస్తూ బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు అమలు చేస్తుందని వచ్చే నూతన ప్రభుత్వంలో కూడ మహిళల కోసం అనేక కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా వంట గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందించాలని కేసీఆర్ నిర్ణయించారని, ప్రతి మహిళకు మూడు వేల రూపాయలు ప్రతి నెల వచ్చే విధంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఆరు కిలోల సన్న బియ్యం కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే అమలు చేయడం జరుగుతుందని గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, ఇలా కేసీఆర్ ఏ పథకం తీసుకున్న మహిళలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్నారని అందుకే మహిళలు ఈప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారు మహిళలు అదేవిధంగా రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలనే కోరుకుంటున్నారని వారు అన్నారు.

## ముద్దసాని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

**- తుమ్మేటి సమ్మి రెడ్డి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో మాజీ మంత్రి, స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. సోమవారం మామిడాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మేటి మాట్లాడుతూ రెండు దశాబ్దాలు పైగా ఈ ప్రాంతంలోని ప్రజలకు అనేక సేవలందించిన ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహం లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ముద్దసాని విగ్రహాన్ని ఏర్పాటు చేసే బాధ్యత తమదేనని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. రాష్ట్రం పరిస్థితి కుక్కలు చింపిన విస్తరే

**- కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఉన్నాయా.... - అభివృద్ధిని చూసి ఆదరించండి...**

**సూర్య బోయిన్ పల్లి**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్న బీ ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయండి అని. చొప్పదండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏం ఎల్ ఏ సుంకే రవి శంకర్ ఓటర్లను కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డిలతో కలిసి బోయినపల్లి మండలం కొదురుపాక ,నీలోజిపల్లి, వరద వెళ్లి గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విధ్వంసం, దగా చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం



పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు తెలంగాణ అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నాయనీ కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలనీ అన్నారు. బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉంది.అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉంది.మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వెయ్యండనీ ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందనీ తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో స్థానిక బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారనీ ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదనీ పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. గతంలో నెర్రెలుబారిన



నేలలు,బీడు భూములు కనిపించేవి.కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణ భూములు ఈరోజు పచ్చబడ్డాయనీ ఎటు చూసినా పచ్చని పంట పొలాలు దర్శనం ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎఫ్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు, జోగినపల్లి ప్రేమ్ సాగర్ రావు ,ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి ,జెడ్పిటిసి కత్తెర పాక ఉమా కొండయ్య ,ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య, వైస్ ఎంపీపీ కొనికటి నాగయ్య, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకళ సత్యనారాయణ రెడ్డి, కొ అప్షన్ సభ్యులు మొహమ్మద్ అజ్జు, రైతుబంధు సమితి అధ్యక్షులు లచ్చిరెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ ,తదితర ఉన్నారు.

## 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా..!! మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీ కావాలా..!!

**సూర్య ఇల్లంతకుంట**



24 గంటలు కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీ కావాలా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటేయండి మీ మట్టి బిడ్డను మీ వెంటే ఉంటాను అని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని రాసపల్లి మల్లన్న పల్లె గ్రామాలలో పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా అనేక సంక్షేమ రకాలను ప్రవేశ పెట్టారని కళ్ళ ముందు కనిపించే అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు తెలంగాణ రాకముందుకు కరెంటు ఎప్పుడు వస్తాదో పోతదో కనీసం రైతు వేసిన ఒక్క పంట పండటం కూడా గ్యారంటీ లేని పరిస్థితి అప్పుడు ఉండనని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని మూడు పంటలు పండే విధంగా 24 గంటల కరెంటును అందిస్తున్న బి ఆర్ఎస్ ప్రభుత్వమని కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందిస్తున్న మనీ రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా పథకం ప్రవేశపెట్టామని వృద్ధులకు ఒంటరి మహిళలకు 2016 వికలాంగులకు 4016 ఆసరా పింఛన్లు పేద ఇంటి ఆడబిడ్డ పెండ్లి ఖర్చులకు కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష 116 రూపాయలు అందిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు ఇంత అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ మళ్ళీ మూడోసారి ముఖ్యమంత్రి అయితే తెలంగాణ రాష్ట్రం మరి ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు హుజురాబాద్ నియోజకవర్గం మీ మట్టి బిడ్డగా మీవెంటే ఉంటానని ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రికి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు ఇప్పుడు ఇస్తున్న మాట ప్రకారం నా భర్త వెంటనే నేనే ఉండి మళ్ళీ మీ కు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని ఒక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కౌశిక్ రెడ్డి భార్య శాలిని రెడ్డి ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ గ్రామ సర్పంచ్ లు భూధ లక్ష్మి మానస మహేందర్ ఎంపీటీసీ ఎక్కే టి సంజీవరెడ్డి బి ఆర్ఎస్ నాయకులు సరి గొమ్ముల వెంకటేష్ భూధ అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అలాగే మండలంలోని మరిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాలల పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినయ్ వికృతి లక్షణాలను మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచబడిన బాలుల హక్కులను పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బాల హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలలకు సమస్యలు వచ్చినప్పుడు 1098కి సమాచారం అందించాలని బాలల హక్కులను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ విజయ భూ జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శాంతియుత వాతావరణం ఎన్నికలు జరిగేలా చూడాలి

**- ఎస్సై. డి. సుధాకర్**

**సూర్య.ఇల్లంతకుంట**



రానున్న ఎన్నికలను శాంతి యుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై. డి సుధాకర్ అన్నారు.సోమవారం మండలంలోని గాలిపల్లి,నర్సక్క పేట గ్రామాల్లో ఎన్నికల గూర్చి సమావేశాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఓటు వేసే విధంగా ప్రజలను చైత్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ సంజీవరావు, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య తిరుపతి శ్రీనివాస్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ఈరోజు జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా నిర్వహించినటువంటి అనేక రకాల పోటీలలో పాల్గొన్న విజేతలకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి సుధా సింధు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ శ్రీమతి వడ్లకొండ రజిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఓట్ల లెక్కింపు కేంద్రం స్ట్రాంగ్ రూం ల పరిశీలన

**సూర్య తంగళ్లపల్లి**



బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు కేంద్రం స్ట్రాంగ్ రూములను ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సొన్ కర్,వ్యయ పరిశీలకులు జి. మణిగండసామి, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధు సూదన్, DSP ఉదయ్ రెడ్డి ల తో కలిసి పరిశీలించారు.డిసెంబర్ 3న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనుల వివరాలను సాధారణ ఎన్నికల పరిశీలకులకు రిటర్నింగ్ అధికారులు వివరించారు.లే అవుట్ మ్యాప్ ను పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపడుతున్న పనులు, వసతులు, సదుపాయాలను పరిశీలించిన పిదప పరిశీలకులు సంతృప్తి వ్యక్తపరిచారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు.

## కంకణబద్ధులై కదలాలి, కారు గుర్తును గెలిపించాలి.

**- జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి**

**సూర్య కోనరావుపేట**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కదిలి కారు గుర్తును గెలిపించాలని కెసిఆర్ గారినీ మరో సారి మూడోసారి సీఎం గా చేయాలని జడ్పీ చైర్ పర్సన్ అరుణరాఘవ రెడ్డి అన్నారు.సోమవారం కోనరావుపేట మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా యువజన విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలతో కలసి జడ్పీ చైర్ పర్సన్ అరుణ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంతెన సంతోష్, ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు ముష్ణం జీవన్ గౌడ్ ,గంగసాని రమణారెడ్డి, మందాల శ్రీనివాస్, దుర్గం మహేష్, తటకార్ల సుమలత, కాశావేని మహేష్, యూసుఫ్ ,అలువాల నాగరాజు,రాగళ్ల మనోజ్ ,మంతెన వెంకటేష్, సకినాల శరత్, మానుక ఎల్లయ్య,కదిరి మైపాల్ గౌడ్, ఉమ్మడిశెట్టి వేణు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీ లక్ష్యంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్, మండేపల్లి, టెక్స్ టైల్స్ పార్క్ ఇందిరమ్మ కాలనీ గ్రామాలలో లో బీఆర్ఎస్ కార్యకర్తలు సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో లో ఉన్న పథకాలను ప్రజలకు తెలుపుతూ గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగల మానస రాజు, ప్యాక్ వైస్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, తంగళ్ళపల్లి సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎంపీటీసీ కోడి అంతయ్య, మండేపల్లి సర్పంచ్ గణప శివ జ్యోతి, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క రవి, ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ బైరి శ్రీవాణి, ఏఎంసి డైరెక్టర్ బైరి రమేష్, వార్డు మెంబర్లు క్యారం జగత్, రెడ్డి పరశురాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య బోయిన్ పల్లి**



మండలంలోని మల్లాపురం గ్రామం లో అంబేద్కర్ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా ఇల్లందుల వెంకటేశ్వర బాబు, వైస్ ప్రెసిడెంట్ గా జంగిటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జంగిటి సంజీవ్ కుమార్, క్యాషియర్ గా కత్తెరపాక స్వామి, ప్రభాకర్, డప్పుల ప్రెసిడెంట్ గా ఇల్లందుల భూమయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కులస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### మాయ మాటలు చెప్పి నటించే

# డ్రామా ఆర్టిస్ట్ బండి సంజయ్

## - ఎంపీగా టికెట్ ఇవ్వమని చెప్తే ఎమ్మెల్యేగా పోటీకి వస్తుండు
## - బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పి హాస్పిటల్ డ్రామాలు ఆడే డ్రామా ఆర్టిస్ట్ బండి సంజయ్ అని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్, ఎలబోతారం గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, ఒగ్గు కళాకారుల నృత్యాల మధ్య గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయని ఎంపీగా గెలిపిస్తే నాలుగున్నరేళ్లు పత్తా లేకుండా పోయి అక్రమంగా సంపాదించిన డబ్బు సంచులతో ఓట్లు కొనుగోలు చేసేందుకు వస్తున్నాడని అన్నారు. ఎంపీగా టికెట్ ఇవ్వమని చెప్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఒక్క ఓటుకు ఇరవై వేలు సెల్ ఫోన్ ఇస్తానని వస్తున్నాడని ..ఆయన ఇచ్చే డబ్బులు తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాలుగున్నరెళ్లు గా ఎంపీగా సంజయ్ ఎం అభివృద్ధి చేశాడో గ్రామాల్లో మహిళలు నిలదీయాలని అన్నారు. ఆనాడు తెలంగాణను





అన్యాయంగా ఆంధ్రలో కలిపింది బీజేపీ కాంగ్రెస్ పార్టీ లేనని..బీజేపీ కాంగ్రెస్ లకు అండగా ఆంధ్రోళ్లు ఉన్నారని కెసిఆర్ కు అండగా మనం ఉండాలని కోరారు. యాభై ఏళ్ల దరిద్రానికి కారణం ఈ బీజేపీ కాంగ్రెస్ లేనని..యాభై ఏళ్ల దరిద్రం కొరుకుందామా పదేళ్ల కెసిఆర్ అభివృద్ధి కోరుకుందామా ఆలోచించుకోవాలని అన్నారు. పచ్చని తెలంగాణ పై ఆంధ్రోళ్ల కన్ను పడిందని మరోసారి తెలంగాణ పై ఆధిపత్యం కోసం కుట్రలు పన్నుతున్నారని కెసిఆర్ చేతుల్లోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని..పదేళ్ల అభివృద్ధి పై గ్రామాల్లో చర్చించాలని కోరారు.

# వాళ్లది కబ్జాల ఆరాటం.... నాది పేదల పోరాటం

## - ఎటువైపు ఉంటారో మీరే తేల్చుకోండి
## - కరీంనగర్ ప్రజలకు బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ పిలుపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గంగుల కమలాకర్ కు రెండు సార్లు అధికారమిస్తే భూములు కొల్లగొట్టిండు... గుట్టలనే ధ్వంసం చేసిండు.. పొరపాటున మళ్లీ గెలిపిస్తే..ఈసారి ఏకంగా మీ మీ ఇండ్లను కొట్టేయడం ఖాయం... గంగులతోపాటు కాంగ్రెస్ అభ్యర్థిది భూకబ్జాల పంచాయతీ... నాది పేదల కోసం ఎంతకైనా తెగించే నైజం... ఎటువైపు ఉంటారో మీరే తేల్చుకోండి..." అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలను కోరారు. బీఆర్ఎస్ కు రెండుసార్లు అధికారమిస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పులపాల్జేసి పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర రూపాయల అప్పు భారం మోపారని మండిపడ్డారు. ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ నియోజకవర్గంలోని జూబ్లీనగర్ గ్రామానికి వచ్చిన బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థికి కరీంనగర్ గురించే తెల్వదు. రేషన్ కార్డులు ఎట్లస్తిరో.. పెన్షన్ ఎట్లస్తిరో కూడా తెల్వదు... భూకబ్జాలు తప్ప మరేమీ తెల్వదు... ప్రజల కోసం ఎన్నడూ కొట్లాడలేదు... మీకోసం ఎన్నడైనా డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం కొట్లాడారా? పెన్షన్, రేషన్ కార్డుల కోసం ఉద్యమించారా? అని ప్రశ్నించారు.వడగండ్ల వాన కోసం





పరిహారం ఇవ్వకపోతే నేను కొట్లాడిన. పద్మశాలీలు కలర్ వేయొద్దని మీపై ఒత్తిడి తెస్తే నేను అడ్డుకున్నా...మీ ఇండ్ల కోసం నేను పోరాడిన. మీ పిల్లల కోసం నేను ఉద్యమించిన. ఎంపీగా ఎన్నికైప్పటి నుండి మీకోసం పోరాడుతూనే ఉన్నా. ఎన్నడూ ఇంట్లో కూర్చోలేదు. కేంద్రం నుండి రూ.9 వేల కోట్లు తీసుకొచ్చిన. నేను నిధులు తీసుకొస్తే... సిగ్గులేకుండా గంగుల కమలాకర్ ఆ నిధులు తానే తెచ్చినట్లు ఫోజులు కొడుతూ కొబ్బరికాయలు కొడుతున్నడు... రేషన్ బియ్యం ఉచితంగా పేదలకు ఇచ్చేది కేంద్రమే. కానీ సిగ్గు లేకుండా కేసీఆర్ ఫొటో పెట్టుకుంటున్నడనీ అన్నారు. నన్ను అవినీతిపరుడంటున్నడు.. నేను అధికారంలోనే లేను. అవినీతికి ఎట్లా పాల్పడతా? అధికారంలో ఉన్నది మీరే కదా....అవినీతికి పాల్పడితే అరెస్ట్ ఎందుకు చేయలేదు. నేను నిజంగా అవినీతిపరుడనైతే సవాల్ చేస్తున్నా.... నా ఆస్తిపాస్తుల డాక్యుమెంట్లన్నీ తీసుకురావాలి. అవన్నీ ప్రజలకు పంచేస్తా... మరి నువ్వు కూడబెట్టిన ఆస్తిపాస్తుల డాక్యుమెంట్లన్నీ పట్టుకొస్తా... ప్రజలకు రాసిచ్చేందుకు సిద్ధమా? వాళ్లది భూకబ్జాల పంచాయతీ... నాది ప్రజల కోసం చావడానికైనా వెనుకాడని నైజం ఎటువైపు ఉంటారో మీరే తేల్చుకోండి అని అన్నారు.



## ఎన్నికల చిత్రం

అన్నా పొలం ఎట్లుంది.
సమయానికి మందులు
కొడుతున్నావా...
రైతుబంధు డబ్బులు
పడుతున్నాయా...

**సూర్య మంథని**

# ప్రజా బలగమే...నా బలం...

### మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య వెల్గటూర్**

ప్రజాబలగమే నా బలమని,ధర్మపురి నియోజకవర్గంతో పాటు వెల్గటూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే ఊహించలేనంత అభివృద్ధికి కృషి చేస్తానని ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కప్పరావుపేట,శాఖాపూర్, వెంకటాపూర్, స్తంభంపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాదా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళారతులు,బతుకమ్మలతో బ్రహ్మరథం పట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెల్గటూర్ మండలంలోని ప్రతి గ్రామాన్ని కన్నతల్లిలా భావించి, అభివృద్ధికి కృషి చేశానన్నారు. గ్రామంలో ఏ వీధి చూసిన అభివృద్ధి కనబడుతుందన్నారు. మీకు సేవ చేయాలనే లక్ష్యంతో మరోసారి మీ ముందుకు వచ్చానన్నారు. ఆలోచన లేని అభివృద్ధి అంటే తెలియని స్వార్థపూరిత రాజకీయాలతో మీ ముందుకు వస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. అభివృద్ధిని నిర్వీర్యం చేయడం కోసమే కొంతమంది అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి, కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఆయన వెంట గండ్ర రంగారావు,సుధీర్ రావు,రంగారావు, ఎంపీపీ కున్నమల్ల లక్ష్మి లింగయ్య,జడ్పీటిసి బి సుధారాణి



రామస్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, సర్పంచ్ లు ధావుల నీల లక్ష్మణ్,బాలసాని రవి గౌడ్,అనుమాల తిరుపతి, చల్లురి రూపరాణి,కొప్పుల విద్యా సాగర్,ముల్కల్ల గంగారాం,గంగుల నాగేష్,మారం జెలెందర్ రెడ్డి, ఎంపిటిసిలు మూగల రాజేశ్వరి సత్యం,పెద్దూరి హారిక భరత్,సీనియర్ నాయకులు పోనుగోటి రామ్మోహన్ రావు,చుక్క శంకర్ రావు గంగుల అశోక్,రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు చల్లురి రాంచెందర్ గౌడ్,సింహాచలం జగన్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,బొరె శంకర్, ఉపాధ్యక్షుడు గుండ జగదీశ్వర్,పట్టణ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల సురేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లం దేవమ్మ,అల్లం శంకరయ్య, బాలసాని సత్యం,గాజుల బానేశ్,బొడ్డు సంతోష్, కొప్పుల ప్రసాద్,మొకేనపెల్లి రాజమ్మ,కంది తిరుపతి,నాయకులు,యువజన సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మనస్సుండి ఆలోచించే నాయకుడుంటేనే బాగుపడుతం..

## - ఆమడదూరంలో ఉన్న ఊర్లను బాగు చేయని చరిత్ర కాంగ్రెస్‌ది
## - ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

**సూర్య మంథని రూరల్**

మనస్సుండి ఆలోచించే నాయకుడు ఉంటేనే మనం బాగుపడుతామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం మంథని మండలం ఖాన్‌సాయి పేట, ఖానాపూర్, భట్టుపల్లి, గోపాల్‌పూర్, చిన్న ఓదాల, ధర్మారం, బిట్టుపల్లి, రచ్చపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తొమ్మిదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఓట్లు వచ్చాయని ఆగమై తప్పుడు నిర్ణయాలు తీసుకోవ ద్దన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోయి ఐదేండ్ల అభివృద్ధికి దూరమయ్యారని అన్నారు. అనేక ఏండ్లు అధికారంలో ఉన్నా ఆమడదూరంలో ఉన్న ఊర్లను బాగు చేయనిచరిత్ర కాంగ్రెస్‌దని ఆయన ఎద్దేవా చేశారు. ఖాన్‌సాయిపేట, సూరయ్యపల్లిలాంటి గ్రామాలు కల్వర్టులకు నోచుకో లేదని, అనేక ఏండ్లు వాగులు ఉప్పొంగితే రాకపోకలు నిలిచి ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తనకు నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఖాన్‌సాయిపేట, సూరయ్యపల్లి గ్రామాలకుకల్వర్టులు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులులేకుండ చేశానని అన్నారు. అంతేకాకుండా నాలుగేండ్లు అనేక సేవలు అందించామని, అభివృద్ధి సేవలు మీ కళ్ల ముందే ఉన్నాయని ఆయన అన్నారు. మీ కళ్ల ముందే ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, జెడ్పీచైర్మన్‌గా ఎదిగిన తాను ఈనాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చానని అన్నారు. మీ ఆదరణ, ఆశీర్వాదంతో ఎదిగినా మీ మధ్యలోనే ఉంటున్నానని, నిత్యం మీ కోసమే



ఆలోచన చేస్తూ మీరు బాగుండాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుర్చీ, అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు ఆరు అబద్దాలతో ముందుకు వస్తున్నారని, మన ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఐదేండ్లలోఏం చేశాడని ఆలోచన చేయాలన్నారు. ఐదునెలల క్రితం కర్ణాటకలో ఇలాంటి పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేయడం లేదని, ఐదు గంటల కరెంటుతో రైతులనుప్రజలను గోసపెడుతున్నారని ఆయన వివరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం, మత్రివాగు ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.రాష్ట్రంలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని, కేసీఆర్ సర్కార్ రాంగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తారని,ముఖ్యంగా కేసీఆర్ భీమా ప్రతి కుటుంబానికి ధీమా ఇస్తుందన్నారు. అలాగే రైతుబంధు పెట్టుబడి సాయం, పించన్‌ల పెంపు, సౌభాగ్యలక్ష్మీపేరున ప్రతి గృహిణికి రూ.3వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇలాంటి ప్రయోజనకరమైన పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్నిసేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. . మీ కోసం ఆలోచిస్తూ పనిచేసే బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని, ఐదేండ్లు సేవకుడిలా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.